యాదగిరిగుట్టలో వైభవంగా కల్యాణోత్సవ సేవ

స్వామి, అమ్మవార్ల నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 1 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా జరిగింది. గురువారం ఉదయం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాలు ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. సుమారు 7వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.10,41,193 ఆదాయం సమకూరిందని అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

- మున్సిపల్ చైర్మన్ రాజు

అఖిలపక్ష సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, ఆగస్టు 1 : చౌటుప్పల్‌లోనే రెవెన్యూ డివిజన్ సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఏర్పాటు చేసిన అఖిల పక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 60శాతం కేసులున్న ఇక్కడ కాకుండా 40శాతం కేసులు ఉన్న రామన్నపేటకు సబ్ కోర్టు మంజూరు చేయడం సరికాదన్నారు. ఇందుకోసం ఇచ్చిన జీఓ నెం.50ని వెంటనే రద్దు చేయాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, అఖిలపక్షం నాయకులు గంగాదేవి సైదులు, సుర్వి నర్సింహగౌడ్, గుండెబోయిన వెంకటేశం యాదవ్, బండారు నర్సింహ, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

10వ రోజూ న్యాయవాదుల ధర్నా

చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని స్థానిక న్యాయవాదులు స్థానిక కోర్టు ఎదుట చేపట్టిన ధర్నా గురువారం 10వ రోజు కొనసాగింది. అన్ని వసతులు ఉన్న చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు రాపోలు వేణు, పరమేశ్, రమేశ్, పి.మహిపాల్‌రెడ్డి, స్వాతి, శేఖర్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : జడ్పీ సీఈఓ శోభారాణి


కేజీబీవీ ఆవరణలో మొక్క నాటుతున్న జడ్పీ సీఈఓ శోభారాణి

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 1 : మానవ మనుగడ కోసం ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని జడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం ఆమె సందర్శించారు. భోజనాల గది, డార్మెటరీ, వాష్ ఏరియాలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్యాన్ని పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్, సూపరింటెండెంట్ సత్యనారాయణరెడ్డి, పీఆర్ ఏఈ వెంకటేశ్, ఉపాధ్యాయురాలు ఇందిర పాల్గొన్నారు.

వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించాలి

విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో మాట్లాడుతున్న ఎస్ఈ శ్రీనాథ్

బీబీనగర్, ఆగస్టు 1 : విద్యుత్ వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించాలని జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ (ఎస్ఈ) ఇడుకుడి శ్రీనాథ్ అన్నారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కొండమడుగు గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసి వినియోగదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో భువనగిరి డివిజనల్ ఇంజినీర్ మల్లికార్జున, ఏడీఆర్.కృష్ణయ్య, ఏఈ మనోహర్‌రెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

చౌటుప్పల్, ఆగస్టు 1 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులకు మద్దతుగా ఈ కార్యక్రమం చేపట్టారు. 11 సంవత్సరాల నుంచి బదిలీలు లేక కుటుంబాలకు దూరంగా ఉండి తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు. వెంటనే బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలని కోరారు. ప్రధానోపాధ్యాయురాలు దీప, ఉపాధ్యాయులు కృష్ణ, లిల్లీ, అనిత, ప్రసన్న, శ్వేత, అంబిక, శ్రీలత, సంగీత, నీలా, విజయశ్రీ, మాధవి, జ్యోతి పాల్గొన్నారు.

'మోత్కూరులో 30 పడకల దవాఖాన ఏర్పాటు చేయాలి'

మోత్కూరు, ఆగస్టు 1 : మోత్కూరు పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేసి 30 పడకల దవాఖానగా మార్చాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు కోరారు. ఈ మేరకు తాసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే వైద్యం కోసం 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న రామన్నపేట, భువనగిరి ప్రభుత్వ దవాఖానలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, తిరుమలగిరి, దేవరుప్పల మండలాలకు మోత్కూరులోని పీహెచ్‌సీ అందుబాటులో ఉన్నదని తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కలిమెల నర్సింహ, మత్స్యగిరి, రాములు, ఆనందం, నాగప్ప, ముత్తయ్య, నరేశ్, శ్రవణ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం


వలిగొండ : ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల కృష్ణారెడ్డి, నాయకులు

ఆలేరు రూరల్, ఆగస్టు 1 : నిండు శాసన సభలో మహిళా ప్రజాప్రతినిధులను అగౌరవ పరిచిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరులో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిపై శాసనసభ సాక్షిగా నిందారోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విచక్షణ లేకుండా అధికారంలో ఉన్నామనే గర్వంతో ఏదైనా మాట్లాడొచ్చు అనుకుంటే ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వం షీటీమ్ ఏర్పాటు చేసి మహిళలకు రక్షణ కల్పించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో గుండాయిజం పెరిగి సామాన్యులు దిక్కులేని స్థితికి నెట్టబడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ హింసను ప్రేరేపిస్తున్న సీఎంగా రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. అనంతరం ఆలేరులో గొంగిడి సునీత ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, నాయకులు రాంప్రసాద్, రాములు, ఆనంద్, నర్సింహులు, రవి పాల్గొన్నారు.

మహిళా ఎమ్మెల్యేలకు సీఎం క్షమాపణ చెప్పాలి : కంచర్ల

భువనగిరి అర్బన్ : మహిళా ఎమ్మెల్యేలపై దురుసుగా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తాలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి పార్టీ మారారని అసెంబ్లీలో సీఎం అవమానించడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్‌లో ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు, చిలుక పలుకులు మరిచిపోయారని దుయ్యబట్టారు. రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో హోదా మరిచి చేసిన అనుచిత వ్యాఖ్యలకు మహిళా లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొలుపుల అమరేందర్, ఎన్నబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు, ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో భువనగిరి – చిట్యాల రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, మమత, పాండరి, వెంకటేశం, సత్యనారాయణ, రాజు, స్వామి పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా?

యాదగిరిగుట్ట : ఇందిరమ్మ రాజ్యమంటే మహిళలను అవమానించడమేనా అని మాజీ జడ్పీటీసీలు తోటకూరి అనూరాధ, కర్రె కమలమ్మ, బీఆర్ఎస్ మహిళా విభాగం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో వారు మాట్లాడారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల చులకనగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేండ్లు మహిళలకు మంచి గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచిన సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలోనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే మహిళలంతా కలిసి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్ అవుల మమత, కో ఆప్షన్ సభ్యురాలు రిజ్వానా పాల్గొన్నారు.

సీఎం పీఠానికి మాయని మచ్చ

తుర్కపల్లి : మహిళా ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ముఖ్యమంత్రి పీఠానికి మాయని మచ్చ తెచ్చేలా ఉన్నాయని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ధనావత్ బీకూనాయక్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బీఆర్ఎస్ నాయకులపై విషం చిమ్ముతూ కాలం గడుపుతున్నారన్నారు. బీఆర్ఎస్ మాజీ మహిళా మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి అవమానపర్చడం నీతిమాలిన చర్య అని పేర్కొన్నారు. సమావేశంలో సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, నాయకులు భాస్కర్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లిలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

రాజాపేట : బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. రాజాపేటలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్, మాజీ జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు రాజు, నాయకులు భాస్కర్‌గౌడ్, నరేందర్, వీరేశం, సుదర్శన్, సురేశ్, బాలకృష్ణ, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. శాసనసభలో మహిళా ఎమ్మెల్యేలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, నాయకులు ఎగ్గిడి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణంరాజు, శ్రీనివాస్, వెంకటేశ్, బురాన్, లింగం, నర్సింహ, మధు, ప్రశాంత్, శ్రీశైలం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు దిష్టిబొమ్మను లాక్కెళ్లగా.. పోలీస్ జులుం నశించాలని అంటూ బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోట పుష్పలత, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ కందాల భూపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మి, మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత, నాయకులు ఇంద్రజ్యోతి, మల్లేశ్, మల్లయ్య, యాదగిరి, జానమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహేంద్రనాథ్, నాయకులు వెంకటేశ్వర్లు, సత్యంగౌడ్, నర్సిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, ఆంథోని పాల్గొన్నారు.

తుర్కపల్లి : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బీకూనాయక్

రాజాపేటలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోత్కూరులో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోటకొండూర్ : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అడ్డగూడూరులో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీలు అనూరాధ, కమలమ్మ

గుండాల : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టింది

- బీఆర్ఎస్ నాయకుడు నాగారం అంజయ్య

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు అంజయ్య

భువనగిరి అర్బన్, ఆగస్టు 1 : సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని నిలబెట్టిందని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగారం అంజయ్య అన్నారు. గురువారం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూల తీర్పు ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్లతో మాదిగలు, ఉప కులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో నష్టం జరుగుతుందన్నారు. ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించడం అన్ని ఉప కులాలకు, అన్ని రంగాల్లో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయం వైపు నిలబడిందని, రాజ్యాంగ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రమోద్ కుమార్, నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్, దేవేందర్, శివలింగం, హరిప్రసాద్, సుభాశ్, దేవేందర్, ప్రదీప్, రాము, భిక్షపతి, శివశంకర్, నర్సింహ, కొటేశ్, రమేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

దేవస్థాన ఉద్యోగులను బదిలీ చేయాలి : బీజేపీ

యాదగిరిగుట్ట, ఆగస్టు 1 : యాదగిరిగుట్ట దేవస్థాన ఉద్యోగుల బదిలీలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగుల బదిలీలను నిలిపివేయాలని మంత్రి కొండా సురేఖను కోరిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు వ్యతిరేకంగా గురువారం యాదగిరిగుట్టలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. రోడ్డుపై బైఠాయించిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లల విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని ఆరు నెలలు వాయిదా వేయాలని మంత్రిని కోరడం పలు అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్, మండల, పట్టణ అధ్యక్షులు సత్యం, ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడంపై ఎమ్మార్పీఎస్ సంబురాలు

చౌటుప్పల్ : మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాదగిరిగుట్ట/ రాజాపేట/ ఆత్మకూరు(ఎం)/ బొమ్మలరామారం/ మోటకొండూర్/ చౌటుప్పల్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు రావడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును హర్షిస్తూ గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంబురాలు జరుపుకొన్నారు. యాదగిరిగుట్టలో బీఆర్ ఆంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండలాధ్యక్షుడు సుంచు ప్రేమ్, నాయకులు పాల్గొన్నారు. రాజాపేటలో పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్లలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బొమ్మలరామారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పటాకులు కాల్చి సంబురాలు జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీట్లు పంపిణీ చేశారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంద కృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. చౌటుప్పల్ పట్టణంలో మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పటాకులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. జాతీయ రహదారిపై విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

సాయుధ పోరాటయోధుడు కృష్ణమూర్తికి నివాళి

బీబీనగర్ : కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

బీబీనగర్, ఆగస్టు 1 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతిని మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ బాల్యం నుంచి పోరుబాటను ఎంచుకున్న కృష్ణమూర్తి ఎన్నడూ వెనుదిరిగి చూడలేదన్నారు. నాయకులు శ్రీనివాస్, శ్రీరాములు, బాలరాజు, విష్ణు, యాదగిరి, రాజు, సమ్మయ్య, రమేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సైదులు, నాయకులు పాల్గొన్నారు.

రామన్నపేట : కృష్ణమూర్తి 18వ వర్ధంతిని వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెల్లెల పెంటయ్య మాట్లాడుతూ నిజాం సర్కార్ దోపిడీని ఎదురించి కష్టజీవుల పక్షాన పోరాడిన నాయకుడు కృష్ణమూర్తి అని కొనియాడారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు కూరెళ్ల, పల్లెర్ల గ్రామాల్లో కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. కృష్ణమూర్తి పోరాటం నేటి తరానికి ఆదర్శమని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు.

మురుగు పాలు బిడ్డకు అమృతం

- జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి

వలిగొండ : మొగిలిపాకలో తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కల్పిస్తున్న జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ